

# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 12 నవంబరు 2021 సంపుటి : 03 సంచిక : 85 పేజీలు : 4 వెల : రూ 3-00


## ఏపీలో భారీ వర్షాలు..
# 9 జిల్లాలకు రెడ్ అలెర్ట్



విజయవాడ : నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ విధించారు. అత్యవసర పనులు ఉంటేనే కానీ ప్రజలెవరూ ఇండ్లు విడిచి బయటకు రావొద్దని ప్రభుత్వం హెచ్చరించింది. తుపాన్ ప్రభావంతో బుధవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు వేలాది ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది. వర్షాలపై కలెక్టర్లు, అధికారులతో సీఎం జగన్ ఈ ఉదయం సమీక్ష నిర్వహించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 430 కిలోమీటర్లు, పుదుచ్చేరికి ఆగ్నేయంగా 420 కిలోమీటర్ల దూరంలో అల్పపీడనం కేంద్రీకృతమైంది. గురువారం ఉదయం మరింత బలపడి నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి గురువారం సాయంత్రం తమిళనాడులోని కారైకల్, ఏపీలోని శ్రీహరికోట మధ్య కడలూరు సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడనం శుక్రవారం నాటికి బలహీనపడి వాయుగుండంగా మారి అనంతపురం జిల్లా, కర్ణాటక రాష్ట్రాల మీదుగా అరేబియా సముద్రం వైపు ప్రయాణించే అవకాశమున్నదని పేర్కొన్నది. దీని ప్రభావంతో గురు, శుక్రవారాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. గత రాత్రి నుంచి కురుస్తున్న వానలకు తిరుమల తడిసి ముద్దైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో తిరుమల ఆలయంతో పాటు వీధులు, కాటేజీలు, పార్కులు, రోడ్లు, వసతి సముదాయాలు జలమయమయ్యాయి. ఆలయ మాడ వీధులు, లడ్డూ వితరణ కేంద్రాల్లోకి చేరిన వర్షపు నీటిని మోటార్లతో ఆలయ సిబ్బంది తోడేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టీటీడీ చర్యలు తీసుకుంటున్నది. భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల కలెక్టర్లతో సీఎం జగన్ గురువారం ఉదయం సమీక్ష జరిపారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు. తడ, సూళ్లూరుపేట, మరికొన్ని ప్రాంతాల్లో 20 సెం.మీ కన్నా ఎక్కువ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ అధికారులు చెప్తున్నారని.. ఈ నేపథ్యంలో నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు రెండు చొప్పున ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకుని సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని జగన్ తెలిపారు.

# ఆ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి: సీఎం జగన్



తాడేపల్లి: తడ, సూళ్లూరుపేట సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఏపీలోని వర్ష ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో తాడేపల్లిలోని తాన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ కడప జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. తమిళనాడు సరిహద్దుల్లో ఆప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయని, కర్నూలులో మరో రెండు బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. మంగళగిరిలో కూడా అదనపు బృందాలు సిద్ధం చేశామని చెప్పారు. పరిస్థితులను బట్టి వారి సేవలను వినియోగించుకోవచ్చని సీఎం అన్నారు. "అవసరమైన చోట సహాయ శిబిరాలు తెరవండి. సహాయ శిబిరాల్లో ఉంచిన వారిని బాగా చూసుకోండి. వారికి మంచి ఆహారం అందించండి. బాధితులకు వేయి రూపాయల చొప్పున వారికి అందించండి. బాధితులను ఆదుకునేందుకు అన్నిరకాలుగా చర్యలు తీసుకోండి. ఏం కావాలన్నా.. వెంటనే అడగండి. బాధితులకోసం ఒక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచండి. వివిధ విభాగాలతో సమన్వయం చేసుకోండి. లైన్ డిపార్ట్‌మెంట్లను సిద్ధంచేయండి. ఎస్‌ఓపీల ప్రకారం అన్నిరకాల చర్యలను తీసుకోండి. ముంపు ప్రాంతాలనుంచి ప్రజలను తరలించేలా చర్యలు తీసుకోండి. అవసరమైన మందులను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని" సీఎం సూచించారు. "పీహెచ్‌సీల్లో, ఏరియా ఆస్పత్రుల్లో, జిల్లా ఆస్పత్రుల్లో అన్నిరకాల మందులను ఉండేలా చర్యలు తీసుకోండి. వర్షాల అనంతరం కూడా పారిశుద్ధ్యం విషయంలో చర్యలు తీసుకోండి. అత్యవసర సేవలకు అంతరాయం రాకుండా జనరేటర్లను కూడా చర్యలు తీసుకోండి. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటే.. వెంటనే వాటిని ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. యుద్ధ ప్రాతిపదికిన చర్యలు తీసుకునేలా విద్యుత్‌శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలి. తాగునీటిప్యాకెట్లను బాధిత ప్రాంతాల్లో పంపిణీ చేయండి. భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్లు, చెరువులు, నీటి పారుదల సదుపాయాల పట్ల అప్రమత్తంగా ఉండండి. గండ్లు పడకుండా చర్యలు తీసుకోండి. ఎప్పటికప్పుడు నీటి ప్రవావాహాలను, వర్షాలను అంచనా వేసుకుంటూ.. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా నీటిని విడుదల చేయండి. ఇదే సమయంలో తీసుకోవాల్సిన అన్ని చర్యలూ తీసుకోవాలని" సీఎం పేర్కొన్నారు. "రోడ్లు ఇతరత్రా మౌలిక సదుపాయాలకు ఎక్కడ నష్టం వాటిల్లినా వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని.. తీవ్ర ప్రభావిత మండలాల్లో అగ్నిమాపక కేంద్రాలను, సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు.

### ఏపీలో భారీ వర్షాలపై సీఎం జగన్ సమీక్ష




# విద్యావ్యవస్థ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి: లోకేష్



అమరావతి: ముస్లిం మైనార్టీల హక్కులను కాపాడేందుకు విద్యావ్యవస్థ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని టీడీపీ నేత లోకేష్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినంగా జరుపుకుంటున్నామన్నారు. ఇలాంటి రోజున కూడా ఏపీలో విద్యార్థులు తమ భవిష్యత్ కోసం.. రోడ్లపైకి వచ్చి పోరాటం చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మైనార్టీల హక్కుల సంరక్షణకు కలామ్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వ వేధింపులు తాళలేక ముస్లిం మైనార్టీల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని లోకేష్ తెలిపారు.

# జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీతో ముగిసిన ఉద్యోగ సంఘాల భేటీ




అమరావతి: జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్‌తో ఉద్యోగ సంఘాల ప్రతినిధుల భేటీ ముగిసింది. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ ఛైర్మన్ బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంటనే పీఆర్సీ నివేదికను బయటపెట్టాలని కోరామన్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లోని సభ్య సంఘాల వెంబర్ షివ్ వివరాలు కూడా కోరామన్నారు. సీఎంఓ అధికారులతో పీఆర్సీ నివేదికపై చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని చెప్పారు. పీఆర్సీ నివేదికను ఇప్పుడే ఇవ్వలేమని శశిభూషణ్ చెప్పారని ఆయన పేర్కొన్నారు. తన చేతుల్లో ఏం లేదని, సీఎం, సీఎస్ చేతుల్లోనే అంతా ఉందని ఆయన చెప్పారని బండి తెలిపారు. రెండు జేఏసీలు కలిసినప్పుడు వెంకట్రామిరెడ్డిని కూడా తమతో కలవాలని కోరామన్నారు. భేషజాలు పక్కన పెట్టాలని చెప్పామని ఏపీ జేఏసీ ఛైర్మన్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మరో ఏపీ అమరావతి జేఏసీ ఛైర్మన్ బొప్పరాజు మాట్లాడుతూ పీఆర్సీ నివేదికను ప్రభుత్వం ఎందుకు దాచిపెడుతోందన్నారు. పీఆర్సీ నివేదికను తాము స్టడీ చేయాలన్నారు. తమ డిమాండ్లు నివేదికలో ఉన్నాయో, లేవో తమకు తెలియాలి కదా అని ఆయన ప్రశ్నించారు. ఎవరేం విమర్శలు చేసినా తాము పట్టించుకోమని అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు స్పష్టం చేసారు.

# వేడి పుట్టిస్తున్న అమిత్ షా టూర్

తిరుపతి, నవంబర్ 11, (న్యూస్ పల్స్)కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తిరుపతి పర్యటన ఏపీలో వేడి పుట్టిస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హాట్ హాట్ గా ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలపై విపక్షాలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ తగ్గించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. అటు జగన్ సర్కార్ మాత్రం తప్పంతా కేంద్రానిదేనని, తాము తగ్గించే ప్రసక్తే లేదని తెల్చి చెబుతోంది. పెట్రో విషయంలో బీజేపీ నేతలు జగన్ ను తీవ్ర స్థాయిలో టార్గెట్ చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. అమరావతి రైతులు మహా పాదయాత్ర చేస్తున్నారు. ఇలా ఏదో ఒక అంశంతో



ఏపీలో ప్రతి రోజూ ఉద్రిక్తత పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రానికి వస్తుండటం రాజకీయ కాక రేపుతోంది. తిరుపతి క్షేత్రం వేదికగా దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో అత్యంత కీలకమైన భేటీని ఈ నెల 14న నిర్వహించబోతున్నారు. ఈ సమావేశం కోమే అమిత్ షా తిరుపతి వస్తున్నారు. దీంతో చాలా కాలానికి వస్తున్న అమిత్ షా.. ఏపీకి ఏం తెస్తారు ఏమేమి వరాలు ఇవ్వబోతున్నారని జనాలు ఆలోచిస్తున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో ఏమైనా సానుకూలత అమిత్ షా పర్యటనలో రాష్ట్ర సమస్యలపై ఉద్యమించేందుకు కమ్యూనిస్టులు ప్లాన్ చేస్తున్నారు. తిరుపతికి వస్తున్న అమిత్ షాను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు. అమిత్ షా తిరుపతి టూర్ పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ నిప్పులు చెరిగారు. అసలు తిరుపతితో మీకేం పని అమిత్ షా అంటూ గట్టిగానే ప్రశ్నించారు నారాయణ. నాడు ప్రధాని అభ్యర్థిగా తిరుపతి వచ్చిన మోడీ ప్రత్యేక హోదాను ఇస్తానని చెప్పి ఇవ్వకుండా ఏడేళ్ళు గడిపేశారని విభజన హామీలన్నీ తుంగలోకి తొక్కారని మండిపడ్డారు. అలాంటి తిరుపతికి ఏ ముఖం పెట్టుకుని అమిత్ షా వస్తున్నారు అంటూ నారాయణ నిలదీస్తున్నారు. అమిత్ షా ఊరకే వచ్చి వెళ్లిపోతే చూస్తూ ఊరుకోమని కూడా హెచ్చరించారు నారాయణ. ఏపీకి ఆయన న్యాయం చేయాల్సిందే అన్నారు. అమిత్ షా రాక సందర్భంగా నల్ల జెండాలతో సీపీఐ నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు. ఏపీకి రావాల్సిన వాటి మీద జగన్ అమిత్ షా ని నిలదీయాలని నారాయణ కోరారు. గతంలోనూ అమిత్ షా తిరుపతికి వచ్చినప్పుడు ప్రత్యేక హోదా సెగ తగిలింది. ఏపీకి న్యాయం చేయాలంటూ జనాలు ఫ్లకార్డులు ప్రదర్శించారు. దీంతో వామపక్షాల నిరసన పిలుపుతో ఈసారి కూడా అమిత్ షాకు తిరుపతిలో నిరసన సెగ తప్పకపోవచ్చని తెలుస్తోంది.

# పీయూష్ గోయల్‌తో గౌతమ్‌రెడ్డి భేటీ

ఢిల్లీ: కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో ఏపీ మంత్రి గౌతమ్‌రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం గౌతమ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏపీకి రావాల్సిన నిధులపై కేంద్రమంత్రితో చర్చించామని తెలిపారు. బ్యాక్ లాగ్స్ విషయాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఉత్పాదక ఆధారిత ప్రోత్సాహక పథకం కింద పలు పరిశ్రమలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని కొప్పర్తిలో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరారు. పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కోసం.. ఏడీబీ నుంచి 90:10 నిష్పత్తిలో నిధులు ఇవ్వాలని కోరామన్నారు. దీని వల్ల రాష్ట్రంపై కొంత భారం తగ్గే అవకాశం ఉందని గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు.



# సీఎం వైఎస్ జగన్ కలిసిన ఇషాక్ బాషా

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నంద్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇషాక్ బాషా సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేల కోటాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి తన పేరును ఖరారు చేసినందుకు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ&జతలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా ఉన్నారు.



# అలా అయితే పెట్రోలుపై పన్నులు మరింత తగ్గుతాయి : నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) పరిధిలోకి పెట్రోలు, డీజిల్, ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తీసుకొస్తే, వాటిపై పన్నులు మరింత తగ్గుతాయని, కేంద్ర, రాష్ట్రాలు ఇంకా ఎక్కువ ఆదాయాన్ని పొందుతాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వీటిని జీఎస్‌టీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తారని తెలిపారు. ఓ జాతీయ మీడియా ఛానల్ గురువారం నిర్వహించిన వర్చువల్ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్‌టీ కౌన్సిల్‌లో రాష్ట్రాల ఆర్థిక మంత్రులు కూడా సభ్యులని నితిన్ గడ్కరీ చెప్పారు. పెట్రోలు, డీజిల్‌లను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. పెట్రోలు, డీజిల్‌లను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకొస్తే, వీటిపై పన్నులు తగ్గుతాయని, కేంద్ర, రాష్ట్రాలకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. సెప్టెంబరులో జరిగిన జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశంలో కేరళ హైకోర్టు సూచనల మేరకు పెట్రోలు, డీజిల్‌లను జీఎస్‌టీ పరిధిలోకి తేవడంపై చర్చించారు. కానీ కొన్ని రాష్ట్రాలు దీనికి వ్యతిరేకత వ్యక్తం చేయడంతో, వీటిని ఈ పన్ను పరిధిలోకి తీసుకురాకూడదని నిర్ణయించారు. కేరళ హైకోర్టు కోరినందువల్లే ఈ అంశంపై చర్చించామని నిర్మల సీతారామన్ తెలిపారు. జీఎస్‌టీ పరిధిలోకి పెట్రోలియం ఉత్పత్తులను తీసుకురావడానికి ఇది సరైన సమయం కాదని భావించినట్లు తెలిపారు.



# సంపాదకీయం

శుక్రవారం 12 నవంబరు 2021

## మేడ్ ఇన్ ఇండియాకు భారతీయుల సంపూర్ణ మద్దతు

భారతదేశం టీకాల కార్యక్రమంలో అప్రతిహత విజయం సాధించింది. టీకాలు వేయడం ప్రారంభించిన తర్వాత కేవలం 9 నెలల్లో 2021 నవంబర్ 10 నాటికి దేశవ్యాప్తంగా 110 కోట్ల టీకాల మైలురాయిని చేరుకుంది. కోవిడ్?19పై సమష్టి పోరులో.. ముఖ్యంగా 2020 తొలి నాళ్ల నాటి పరిస్థితుల దృష్ట్యా ఇదొక అత్యద్భుత విజయ ప్రస్థానం. దాదాపు వందేళ్ల తర్వాత మానవాళి ఇంతటి పెనువిపత్తును ఎదుర్కొనాల్సి వచ్చింది. పైగా ఈ వైరస్ గురించి ప్రపంచానికి ఏమాత్రం తెలి యదు. అలాంటప్పుడు పరిస్థితి ఎంత అనూహ్యంగా కనిపించిందో మనం గుర్తుచేసుకోవచ్చు. వేగంగా రూపాంతరం చెందుతున్న ఒక అపరిచిత, అదృశ్య శత్రువుతో మనం పోరాడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో మన పయనం ఆందోళన నుంచి ఆనందానికి భరోసా దిశగా సాగి, జాతి మరింత బలంగా ఆవిర్భవించింది. ప్రపంచంలోనే అత్యంత భారీ స్థాయిలో సాగిన టీకాల కార్యక్రమం ఇందుకు ప్రధానంగా దోహదం చేసింది. సమాజంలోని బహుళ వర్గాల కృషిని పోగు చేయడం నిజంగా ఓ భగీరథ ప్రయత్నమే. ఇది ఎంత భారీ ప్రయత్నమో తెలుసుకోవడానికి ఒక ఊహాత్మక అంచనాతో? ప్రతి టీకా వేయడానికి ఒక ఆరోగ్య కార్యకర్తకు 2 నిమిషాలు పట్టిందనుకుందాం. ఈ వేగంతో వెళ్తే ప్రస్తుత మైలురాయిని అందుకోవడానికి సుమారు 41 లక్షల పనిదినాలు లేదా 11వేల పని సంవత్సరాలు పడుతుంది! అయితే, ఏ ప్రయత్నంలోనైనా నిలవాలన్నా, వేగం నిలబెట్టుకోవాలన్నా భాగస్వాములందరి విశ్వాసం అత్యంత కీలకం. ఒకవైపు ప్రజల్లో అపనమ్మకం, భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలు సాగినప్పటికీ టీకాలతోపాటు సంబంధిత ప్రక్రియపై జనంలో ఎంతో నమ్మకం ఏర్పడటం.. అదీ అమిత వేగంగా పుంజుకోవడమే ఈ కార్యక్రమ విజయానికి ఒక కారణం. కేవలం దైనందిన అవసరాలకైనా విదేశీ బ్రాండ్లను మాత్రమే విశ్వసించే వారు కొందరుంటారు. కానీ, కోవిడ్?19 టీకా విషయంలో మాత్రం భారత పౌరులు 'మేడ్ ఇన్ ఇండియా' టీకాలపై ఏకగ్రీవ ఆమోదముద్ర వేశారు. కచ్చితంగా ఇదొక వినూత్న మార్పు. జన భాగస్వామ్యం స్ఫూర్తితో ఉమ్మడి లక్ష్యం దిశగా ప్రభుత్వం, ప్రజలు ఏకోన్ముఖులై ముందడుగు వేస్తే దేశం ఎంతటి ఘన విజయాన్ని అందుకోగలదో భారత టీకాల కార్యక్రమం నిర్ద్వం ద్వంగా రుజువు చేసింది. భారతదేశం టీకాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినపుడు మన 130 కోట్ల ప్రజానీకం సామర్థ్యాన్ని అనేకమంది తక్కువగా అంచనా వేశారు. పౌరులందరికీ టీకా ఇవ్వాలంటే కనీసం 3?4 సంవత్సరాలు పడుతుందని కొందరు జోస్యం కూడా చెప్పారు. టీకాలు వేయడంలో తమకు ప్రాధాన్యం ఇవ్వడంపై భిన్నవర్గాల ప్రయోజనాల మధ్య తీవ్ర ఒత్తిడి తలెత్తింది. అయినప్పటికీ ప్రభుత్వం మన ఇతర పథకాల్లాగా టీకాల ప్రక్రియలో 'వీఐపీ' సంస్కృతికి తావేలేదని ఘంటాపథంగా స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా 2020 తొలినాళ్లలో కోవిడ్?19 మహమ్మారి విజృంభించినపుడు, ఈ మహమ్మారిపై పోరాటంలో టీకాల తోడ్పాటే ప్రధాన ఆయుధం కాగలదని మాకు స్పష్టమైంది. తదనుగుణంగా ఆదినుంచీ సంసిద్ధత చర్యలు చేపట్టాం. అందులో భాగంగా నిపుణుల బృందాలను ఏర్పాటు చేసి 2020 ఏప్రిల్ నుంచే మార్గదర్శక రూపకల్పనకు శ్రీకారం చుట్టాం. ప్రపంచంలోని కొన్ని దేశాలు మాత్రమే సొంతంగా టీకాలు రూపొందించుకున్నాయి. ఆ మేరకు 180కిపైగా దేశాలు ఇప్పటికీ పరిమిత ఉత్పత్తిదారుల సమూహంపై ఆధారపడి ఉన్నాయి. డజన్లకొద్దీ దేశాలు టీకాల సరఫరా కోసం ఎదురుచూస్తునే ఉన్నాయి. కానీ, భారతదేశం అంతలోనే 100 కోట్ల టీకా డోసుల మైలురాయిని అధిగమించింది! భారత్‌కు సొంత టీకా లేకపోవడాన్ని ఒక్కసారి ఊహించుకోండిఇంత భారీ జనాభా కోసం టీకాలను ఎక్కడినుంచి తెచ్చుకోగలం? అందుకు ఎన్ని సంవత్సరాలు పట్టి ఉండేది? ఈ సందర్భంగా సకాలంలో స్పందించిన భారత శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలకే ఈ ఘనత చెందాలి. వారి ప్రతిభాపాటవాలు, కఠోరశ్రమతో భారత దేశం టీకాల విషయంలో నిజంగా 'స్వయం సమృద్ధం' కాగలిగింది. ఇంత భారీ జనసంఖ్య కోసం టీకాల డిమాండ్‌కు అనుగుణంగా మన టీకాల తయారీ దారులు ఎవరికీ తీసిపోని రీతిలో ఉత్పాదన పెంచుతున్నారు. దేశం ముందడుగు వేయడంలో ప్రభుత్వాలే నిరోధకాలన్న భావన నెలకొన్న మన దేశంలో మా ప్రభుత్వం తద్భిన్నంగా ప్రగతికి చోదకంగా, సమర్థ కారకంగా రూపుదాల్చింది. ఆదినుంచీ టీకాల తయారీదారులతో భాగస్వామ్యానికి ప్రభుత్వం ముందడుగు వేసింది. వ్యవస్థాగత తోడ్పాటు, శాస్త్రీయ పరిశోధన, నిధుల లభ్యత సహా నియంత్రణ ప్రక్రియలను వేగవంతం చేయడం వంటి రూపాల్లో అండగా నిలిచింది. 'సంపూర్ణ ప్రభుత్వం' అన్నదే తారకమంత్రంగా మంత్రిత్వ శాఖలన్నీ ఒక్కతాటిపై నిలిచి, టీకా తయారీదారులకు ఎదురయ్యే అవరోధాలను తొలగిస్తూ వచ్చాయి. భారత్ వంటి సువిశాల దేశంలో టీకాలను కేవలం ఉత్పత్తి చేస్తే సరిపోదు. నిరంతర రవాణా సదుపాయంతోపాటు చివరి అంచెవరకూ చేర్చగల సామర్థ్యం కూడా ప్రధానమే. ఈ దిశగా సవాళ్లను అవగతం చేసుకోవడంలో భాగంగా ఒక టీకా బుడ్డీ ప్రయాణాన్ని ఒకసారి ఊహించుకుందాం. పుణే లేదా హైదరాబాద్‌లోని కర్మా గారం నుంచి ఆ బుడ్డీని ఏదైనా రాష్ట్రంలోని కూడలికి చేర్చాలి. అక్కడినుంచి జిల్లా కేంద్రంలోని కూడలికి, ఆపైన టీకాలు వేసే కేంద్రానికి అది చేరాలి. ఇందుకోసం విమానాలు, రైళ్లు వేలాది ట్రిప్పులు తిరగాల్సిన పరిస్థితి ఉంటుంది. పైగా ఈ మొత్తం ప్రయాణంలో కేంద్రీకృత పర్యవేక్షణలో నిర్ణీత ఉష్ణోగ్రతను నిర్వహించాల్సి ఉంటుంది. ఆ మేరకు దేశవ్యాప్తంగాగల లక్షకుపైగా శీతల నిల్వ పరికర సదుపాయాలను వాడుకున్నాం. టీకాల సరఫరా సమయం గురించి రాష్ట్రాలకు ముందస్తు సమాచారం ఇచ్చి, తద్వారా టీకాల కార్యక్రమంపై మెరుగైన సంసిద్ధతకు వీలు కల్పించాం. తదనుగుణంగా టీకాలు నిర్దేశిత రోజుల్లో వారికి చేరాయి. స్వతంత్ర భారతదేశంలో మునుపెన్నడూ ఎరుగని అకుంఠిత దీక్షకు ఇది నిదర్శనం. ఈ కృషి మొత్తానికీ వేగవంతమైన 'కో?విన్' వేదిక ఎంతగానో తోడ్పడింది. టీకాల కార్యక్రమం సమానంగా, అంచనాలకు?అనుసరణకు తగినట్లుగా, పారదర్శకంగా, వేగంగా సాగిపోవడంలో దీని పాత్ర అమోఘం. వరుస తప్పి రావడం, ఆశ్రిత పక్షపాతం వంటివాటికి ఇది తావులేకుండా చేసింది. ఓ పేద కార్మికుడు తొలి మోతాదును తన గ్రామంలో స్వీకరించి, నిర్దేశిత వ్యవధి తర్వాత అదే టీకా రెండో మోతాదును తాను పనిచేసే నగరంలో తీసుకునే వెసులుబాటు కలిగింది. దీంతోపాటు పారదర్శకతకు ఊతమిస్తూ ఎప్పటికప్పుడు 'క్యూఆర్' కోడ్ సహిత ధ్రువీకరణ పత్రాల జారీ కూడా పూర్తి చేయటం జరిగింది.

# అక్కడ స్పెషల్.. ఇక్కడ ఓవర్‌స్టే

హైదరాబాద్, నవంబర్ 11, (న్యూస్ పల్స్)పూర్తి స్థాయిలో రైళ్లు ఇంకా పట్టాలు మీద పరుగులు పెట్టడం లేదు.. అప్పుడే పార్కింగ్ ఛార్జీల పేరుతో దక్షిణ మధ్య రైల్వే ప్రజల మీద మోయలేని భారాన్ని మోపుతోంది. ముఖ్యంగా జంటనగరాల్లో రైలు ప్రయాణాలకు గుండెకాయలాంటి సికింద్రాబాద్ స్టేషన్‌కు సొంత వాహనంలో రావాలంటే వెన్నులో వణుకుపుట్టే రేంజ్‌లో ఛార్జీలను విధిస్తోంది. ఇదేమంటే స్టేషన్‌లో రద్దీని నియంత్రించేందుకే అంటూ వితండవాదం ఎత్తుకుంది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో అత్యంత రద్దీగా ఉండే స్టేషన్లలో ప్రధానమైంది సికింద్రాబాద్ జంక?షన్. ఈ స్టేషన్ మీదుగా నిత్యం వందలాది రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. లక్ష మందికి పైగా ప్రయాణికులు ఈ స్టేషన్‌ను వినియోగించుకుంటారు. రద్దీ తగ్గట్టుగా స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, పీపీపీ మోడ్‌లో పనులు చేపట్టబోతున్నట్టు ఇన్నాళ్లు ప్రకటిస్తూ వస్తోన్న రైల్వేశాఖ.. ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. సామాన్యుల నడ్డీ విరిచేలా పార్కింగ్ ఫీజుల పేరుతో భయబ్రాంతులకు గురి చేస్తోంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కి ఇరువైపులా పార్కింగ్ ప్లేస్‌లు ఉన్నాయి. ఇక్కడ టూవీలర్, ఫోర్ వీలర్ వాహనాలను ప్రయాణికులు నిలిపి ఉంచుతున్నారు. దక్షిణ మధ్య తాజా నిబంధనల ప్రకారం ఇక్కడ రెండు గంటల పాటు టూ వీలర్ నిలిపి ఉంచితే రూ.15 , ఫోర్ వీలర్ అయితే రూ.50 వంతున పార్కింగ్ ఛార్జీగా విధించింది. ఎవరైనా రెండు గంటలకు మించి పార్కింగ్ ప్లేస్‌లో వాహనం నిలిచి ఉంచినట్టయితే గుండె గుబిల్లుమనేలా జరిమానాలు విధిస్తోంది రైల్వేశాఖ. రెండు గంటల తర్వాత మొదటి ఎనిమిది నిమిషాలకు ఎటువంటి ఎక్స్‌ట్రా ఛార్జ్ లేదు. కానీ ఆ తర్వాత గడిచే ఒక్కో నిమిషానికి ఒక్కో రేటు విధించింది. అవి చూస్తే కళ్లు బైర్లు కమ్మడం ఖాయం. తొలి రెండు గంటల తర్వాత 8 నుంచి 15 నిమిషాల ఆలస్యానికి ఓవర్ స్టే పార్కింగ్ ఛార్జ్ రూ.100 తొలి రెండు గంటల తర్వాత 16 నుంచి 30 నిమిషాల ఆలస్యానికి ఓవర్ స్టే పార్కింగ్ ఛార్జ్ రూ.200తొలి రెండు గంటల తర్వాత 30 నిమిషాలు దాటి ఆలస్యమయితే ఓవర్ స్టే పార్కింగ్ ఛార్జ్ రూ.500 ఇప్పటికే పెరిగిన ధరలతో సతమతం అవుతున్న సామాన్యులకు ఈ ఎక్స్‌ట్రా పార్కింగ్ ఛార్జీలు శరాఘాతంగా మారాయి. పండగ వేళ స్టేషన్‌కి వెళ్లి ఓవర్ స్టే పార్కింగ్ ఛార్జీల కాటుకు గురైన ఎందరో సోషల్ మీడియా వేదికగా రైల్వేపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఎక్స్‌ట్రా పార్కింగ్ ఛార్జీల విషయంలో నలువైపులా విమర్శలు పెరిగినా రైల్వే అధికారుల్లో మార్పు రాలేదు. పైగా స్టేషన్‌లో అనవసర రద్దీని నియంత్రించేందుకు స్టేషన్‌కు వచ్చే ప్రయాణికుల సౌకర్యంగా ఉండేందుకే ఈ ఓవర్ స్టే ఛార్జీలు పెట్టామంటూ కవరింగ్ ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. రెండు గంటలు దాటితే రైల్వేశాఖ అమలు చేస్తోన్నఓవర్ స్టేఛార్జీలుతమకుభారంగామారాయని ప్రయాణికులు అంటున్నారు. ఉదయంవెళ్లి సాయంత్రం వచ్చేలా ప్రయాణం చేయడం కష్టంగా అవుతోందిఅంటున్నారు. మరోవైపు చాలా రైళ్లు సమయానికి రావు. ఒక వేళ రైలు ఆలస్యం కావడం వల్ల స్టేషన్‌లో ఎక??కువ సేపు ఉండాల్సి వస్తే.. అది రైల్వేశాఖ తప్పు అవుతుంది. వాళ్లే పరిహారం ఇవ్వాల్సింది పోయి.. తిరిగి ప్రజల నుంచి ఓవర్ స్టే ఛార్జీలు వసూలు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

## తీరం దాటిన వాయుగుండం

విశాఖపట్నం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి దక్షిణ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతోంది. చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 430 కిలోమీటర్లు, పుదుచ్చేరికి ఆగ్నేయంగా 420 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం గురువారం ఉదయం మరింత బలపడి నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారింది. అనంతరం పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి గురువారం సాయంత్రం తమిళనాడులోని కారైకల్, ఏపీలోని శ్రీహరికోట మధ్య కడలూరు సమీపంలో తుపానుగా తీరం దాటిందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం నాటికి ఇది బలహీనపడి వాయుగుండంగా మారి అనంతపురం జిల్లా, కర్ణాటక రాష్ట్రాల మీదుగా అరేబియా సముద్రం వైపు ప్రయాణిస్తుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# జనాలకు దూరంగా గల్లా



గుంటూరు, నవంబర్ 11, (న్యూస్ పల్స్)ఏపీ రాజధాని అమరావతి ఉద్యమం ఉధృతంగా సాగుతోంది. అమరావతి రైతులు మహా పాదయాత్ర చేపట్టారు. అమరావతి నుంచి తిరుపతి వరకు సాగుతున్న యాత్ర దిగ్విజయంగా సాగుతోంది. తొలి రోజు వందల్లో మొదలైన రైతుల పాదయాత్ర ఇప్పుడు వేల్లలోకి చేరింది. రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. హైకోర్టు న్యాయవాదులు సైతం రైతుల పాదయాత్రలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. అమరావతి ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు పాదయాత్రకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. కాని స్థానిక ఎంపీ గల్లా జయదేవ్ మాత్రం కానరావడం లేదు. గతంలో అమరావతి ఉద్యమానికి మద్దతుగా పార్లమెంట్ ను గడగడలాడించిన గల్లా.. ఇప్పుడు ఎక్కడున్నారో ఎవరికి తెలియడం లేదు. అమరావతి రైతుల పాదయాత్రలో ఆయన ఎందుకు పాల్గొనడం లేదన్నది చర్చగా మారింది. ఏపీలో టీడీపీ నుంచి గెలిచిన ముగ్గురు ఎంపీలలో గల్లా జయదేవ్ ఒకరు. వైసీపీ హవాలోనూ వరుసగా రెండోసారి గుంటూరు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. విభజన హామీలపై లోక్‌సభలో ప్రధాని మోదీని మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ అని సంబోధించి పాపులారిటీ సంపాదించారు జయదేవ్. టీడీపీ రాష్ట్రంలో అధికారం కోల్పోయినా కొంతకాలం దూకుడుగా వెళ్లిన ఆయన? ఇప్పుడు పూర్తిగా సైలెంట్ అయిపోయారు. గుంటూరులో అడ్రస్ లేరు.. టీడీపీ కార్యక్రమాల్లో కనిపించడం లేదు. జయదేవే కాదు.. ఆయన తల్లి గల్లా అరుణకుమారి సైతం ఉలుకు లేదు పలుకు లేదు. దీంతో వారికేమైంది? ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు? అనేది చర్చగా మారింది. ఇటీవల బోసడీకే అంటూ టీడీపీ నేత పట్టాభి చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయాలను వేడెక్కించాయి. మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయం సహా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ ఆఫీసులపై దాడులు జరిగాయి. దాడులకు నిరసంగా చంద్రబాబు లో 36 గంటలపాటు దీక్ష చేశారు. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలిసి వచ్చారు. కానీ ఎక్కడా గల్లా జయదేవ్ కనిపించలేదు. దాడులను ఖండిస్తూ ప్రకటన లేదు. చంద్రబాబు దీక్షకు రాలేదు. చంద్రబాబుతోపాటు ఢిల్లీ వెళ్లిన బృందంలోనూ జయదేవ్ లేరు. టీడీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటానని ప్రకటించిన బెజవాడ ఎంపీ కేశినేని నాని మాత్రం మనసు మార్చుకుని చంద్రబాబు దీక్షకు వచ్చారు.. మాట్లాడారు. పార్టీ అధినేతతో కలిసి ఢిల్లీ వెళ్లారు. పార్టీ మారుతారనుకున్న ఎంపీ కేశినేని నాని యాక్టివ్ అయ్యారు.. మరి మరో ఎంపీ గల్లా జయదేవ్ ఎందుకు కనిపించడం లేదు, టీడీపీ కార్యక్రమాల్లోనూ ఎందుకు పాల్గొనడం లేదన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. అమరరాజా సంస్థ గల్లా కుటుంబానిదే. తండ్రి రామచంద్రనాయుడు నుంచి పూర్తిస్థాయిలో వ్యాపార బాధ్యతలు స్వీకరించి అమరరాజా సీఎండీ అయ్యారు జయదేవ్. ఇటీవలే అమరరాజా సంస్థను సమస్యలు చుట్టుముట్టాయి. కాలుష్యాన్ని వెదజల్లుతోందని ప్రభుత్వం కన్నెర్ర చేయడంతో పొల్యూషన్ బోర్డు అధికారులు వరసగా నోటీసులు జారీ చేశారు. కాలుష్యం కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లోని నీరు కలుషితం అవుతోందని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆరోపణ. ఈ వివాదం సంస్థ క్లోజర్ నోటీసులు ఇచ్చే వరకు వెళ్లింది. దీంతో హైకోర్టు తలుపు తట్టింది అమరరాజా సంస్థ. అక్కడ ఊరట లభించింది. ఆ వివాదం అలా ఉండగానే సొంతూరు చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం దిగువమాఘంలో గల్లా కుటుంబంపై భూఆక్రమణ కేసులు నమోదయ్యాయి. తన వ్యాపార సంస్థలపై వరుసగా జరుగుతున్న పరిణామాలు గల్లా కుటుంబాన్ని కలిచి వేసినట్టుగా చెబుతున్నారు. రాజకీయాల్లో ఉండటం వల్లే ఇవన్నీ జరుగుతున్నాయని గల్లా ఫ్యామిలీ ఫీల్ అవుతున్నట్టు సమాచారం. అందుకే యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరమైనట్టు ప్రచారం జరుగుతోంది. జయదేవ్ కుమారుడు గల్లా అశోక్ హీరోగా ఒక సినిమా తెరకెక్కుతోంది. ఆ సినిమా ప్రమోషన్‌లో జయదేవ్ బిజీగా ఉన్నట్టు తెలుస్తోంది. కారణం ఏదైనా తల్లి అరుణకుమారి టీడీపీ పొలిట్‌బ్యూరో నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవడం.. జయదేవ్ సైలెంట్ కావడంతో వారి రాజకీయ భవిష్యత్ వ్యూహం ఏంటన్నది ప్రశ్నగా మారింది. మరికొంతమంది మాత్రం ఆయన బీజేపీ గూటికి చేరుతున్నారంటూ ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి గల్లా జయదేవ్ వ్యవహారం టీడీపీకి ఇబ్బందిగా పరిణమించింది.

# జగన్ లిక్కర్ పాలసీ భగ్గు మంటున్న జనాలు

నెల్లూరు, నవంబర్ 11, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ లో అంతా స్పెషలే. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఏపీలో అంతా రివర్స్ పాలన సాగుతుందనే విమర్శలు ఉన్నాయి. దేశంలోని మిగితా రాష్ట్రాల్లో ఒకలా ఉంటే.. ఏపీలో మరోలా ఉంటోంది. సాగునీటి ప్రాజెక్టులు సహా అన్ని అంశాల్లోనూ అంతే. జగన్ సర్కార్ తీసుకొచ్చిన లిక్కర్ పాలసీపై జనాలు భగ్గుమంటున్నారు. జనాలకు ఇష్టమైన బ్రాండ్లను పక్కనపెట్టి.. నాసిరకమైన కొత్త బ్రాండ్లను తీసుకొచ్చారు. ధరలు కూడా భారీగా పెంచేశారు. దీంతో ఏపీకి పక్క రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా సరఫరా అవుతోంది. ఏపీలో ధరలు ఎక్కువగా ఉండడం.. ప్రజలకు అలవాటైన సంప్రదాయ బ్రాండ్లు లేకపోవడంతో.. పొరుగు రాష్ట్రాల నుంచి మద్యాన్ని రవాణా చేసుకుని..ఏపీలో విక్రయించే ముఠాలు ఏర్పడ్డాయి. ఏపీతో పోలిస్తే..తెలంగాణలోమద్యం ధరలు చాలా చౌక. దీంతో ఏపీ తెలంగాణ సరిహద్దు ప్రాంతాలకు చెందిన మద్యం అలవాటు ఉన్న ప్రజలు.. తెలంగాణలోకి వెళ్లి మద్యం తాగి వస్తున్నారు. కొందరు కొన్ని బాటిళ్లను కొనుగోలు చేసుకుని వస్తున్నారు. ఈ క్రమంలో జగన్ ప్రభుత్వం తొలుత మూడు బాటిళ్లను తెచ్చుకునేందుకు అవకాశం కల్పించింది. అవి ఏసైజు బాటిళ్లయినా.. అనుమతించింది. గత ఏడాది చివరిలో ఈ మూడు బాటిళ్లనుకూడా బ్యాన్ చేసింది. అయినా వివిధ మార్గాల్లో ఏపీకి అక్రం మద్యం బాటిళ్ల ప్రవాహంకొనసాగుతూనే ఉంది. లిక్కర్అక్రమ రవాణాను అడ్డుకోవడానికి పోలీసులు కష్టాలు పడుతుండగా.. తాజాగా జగన్ ప్రభుత్వానికి మరో చిక్కు వచ్చి పడింది. పెట్రోల్ డీజిల్ ధరలు ఏపీలో పక్క రాష్ట్రాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉన్నాయి. దీపావళి సందర్భంగా కేంద్రం పెట్రోల్ పై రూ. 5 డీజిల్ పై రూ.10 వరకు తగ్గింపు ప్రకటించింది. దీంతో పలు రాష్ట్రాలు కేంద్రం బాటలోనే వ్యాట్ తగ్గించుకున్నాయి. కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఆ రాష్ట్రంలో పెట్రోల్ ధర రూ.12. డీజిల్ ధర రూ.17 వరకు తగ్గింది. కానీ ఏపీ సర్కార్ మాత్రం తగ్గించలేదు. దీంతో కర్ణాటకతో పోలిస్తే ఏపీలో పెట్రోల్ ధర 12 రూపాయలు, డీజిల్ ధర 17 రూపాయలు ఎక్కువగా ఉంది. దీంతో కర్ణాటక సరహద్దులో ఉన్న బంకులకు ఏపీ జనాలు వెళుతున్నారు. ఏపీ సరిహద్దుల్లోని రాళ్లబుడుగూరు ప్రాంతంలో కర్ణాటకకు చెందిన కెంపేపుర సరిహద్దు ఉంది. ఇక్కడి బంకు యజమానులు.. ఏపీలోను తమ వద్ద ఉన్న ధరలను పోలుస్తూ..కరపత్రాలను ముద్రించారు. ఏపీలో కంటే తమదగ్గరే పెట్రోల్ ధరలు తక్కువని..తమ వద్ద పెట్రోల్ కొనుగోలు చేయాలని కోరుతున్నారు. దీంతో ఇక్కడ పెట్రో బిజినెస్ జోరుగా సాగుతోంది. గతంలో రోజుకు 3000-5000 లీటర్లు అమ్మే ఈ బంకులు.. ఇప్పుడు రోజుకు 15000 నుంచి 18000 లీటర్ల చొప్పున విక్రయిస్తున్నారు. అదే సమయంలో ఏపీ సరిహద్దు ప్రాంతంలో మొబైల్ విక్రయదారులు కూడా పెరిగిపోయారు. కర్ణాటక నుంచి తెస్తున్న పెట్రోల్ , డీజిల్ ను వారు ఏపీ సరిహద్దు ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. ఇది ఏపీ ఖజానాకు గండంగా మారింది. కర్ణాటకలో ధరలు తగ్గించి.. కొంత మేరకు నష్టపోతున్నా.. ఎక్కువ మొత్తంలో పెట్రోల్ డీజిల్ను విక్రయిస్తూ.. ఆ నష్టాన్ని లాభాల రూపంలో మలుచుకుంటోంది. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం.. కర్ణాటక బంకు యజమానులకు వరంగా మారిందని కొందరు చెబుతున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలోనూ హాట్ టాపిక్ గా మారింది. మద్యంపై నిఘా పెట్టినట్టే.. సరిహద్దుల్లో జగన్ ప్రభుత్వం పెట్రోల్ ట్యాంకులపైనా నిఘా పెడుతుందా? పొరుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొనేవారిపై చర్యలు తీసుకుంటుందా?అని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. కర్ణాటక నుంచి ఏపీలోకి వచ్చే వాహనాలు.. కేవలం 10 లీటర్లకు మించి పెట్రోల్ లేదా డీజిల్ తో రాకూడదని.. జగన్ సర్కారు ఏమైనా నిబంధనలు పెడుతుందా? అని ప్రశ్నిస్తున్నారు.

## గవర్నర్ ఢిల్లీ టూర్ పై ఆసక్తి

విజయవాడ, నవంబర్ 11, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ ఢిల్లీ వెళ్లారు. మూడు రోజుల పాటు ఆయన హస్తినలోనే ఉండనున్నారు. రాష్ట్రపతి భవన్ లో జరిగే సదస్సుకు హాజరయ్యేందుకు గవర్నర్ ఢిల్లీ వెళ్లారు. సమావేశంలో భాగంగా రాష్ట్రపతితో ఆయన సమావేశమవుతారు. అయితే ప్రెసిడెంట్ సదస్సు కోసమే ఏపీ గవర్నర్ ఢిల్లీకి వెళ్లారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నా.. ఏపీలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులతో కొత్త చర్చ తెరపైకి వస్తోంది. ఏపీ పరిణామాలపై కేంద్రానికి గవర్నర్ హరిచందన్ నివేదిక ఇస్తారనే చర్చ జరుగుతోంది. ఏపీ రాజకీయాల్లో రోజుకో పరిణామం చోటుచేసుకుంటోంది. ఏపీ ఆర్థిక పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. వారం వారం అప్పులు చేస్తేనే కాని పాలన సాగే అవకాశాలు కన్పించడం లేదు. ఏపీలో పెరిగిపోతున్న అప్పుల విషయం మీద జాతీయ మీడియాలో విపరీతంగా వార్తలు వస్తున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్న విపక్షాలు... రాష్ట్ర ప్రభుత్వ తీరుపై గవర్నర్ కు చాలా సార్లు ఫిర్యాదు చేశాయి. రూల్స్ కు విరుద్ధంగా తీసుకువస్తున్న అప్పులను కట్టడి చేయాలని కోరాయి. పెట్రోల్, డీజిల్ పై రాష్ట్ర ప్రభుత్వ వ్యాట్ తగ్గంపుపైనా రాజకీయ రచ్చ సాగుతోంది. ఇక ఇటీవల టీడీపీ ప్రధాన కార్యాలయంతో పాటు పలు జిల్లా పార్టీ కార్యాలయాలపై వైసీపీ శ్రేణులు దాడి చేయడం తీవ్ర దుమారం రేపింది. దీనికి వ్యతిరేకంగా చంద్రబాబు 36 గంటల దీక్ష చేశారు. చంద్రబాబు నేరుగా ఢిల్లీకి వెళ్లి మరీ రాష్ట్రపతి భవన్ కు వెళ్లి మరీ జగన్ మీద ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో అశాంతి పెరుగుతోందని కాబట్టి ఆర్టికల్ 356ను పెట్టి ఏపీలో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలంటూ విజ్ఞప్తి చేశారు. ఇటీవల మంగళగిరి టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు 36 గంటల దీక్ష చేసినా.. గంటా వచ్చి సంఘీభావం తెలపలేదు. గెలిచినప్పటి నుంచీ పార్టీకి దూరంగా ఉంటున్నారు. వైసీపీ పంచన చేరేందుకు ఉబలాటపడుతున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అంశం తెర మీదకు రాగానే.. స్టీల్ ప్లాంట్ కోసం రాజీనామా చేస్తున్నానంటూ డ్రామా క్రియేట్ చేసి.. వైసీపీలో చేరిపోవాలని భావించారు. కానీ, మంత్రి అవంతి శ్రీనివాస్.. గంటా శ్రీనివాస్‌ను గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. ఒకప్పటి గురుశిష్యులు ఇప్పుడు బద్ధ శత్రువులు. విశాఖలో గంటా గంట మోగకుండా.. సిటీలో, పార్టీలో ఆయనకు స్పేస్ లేకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. దీంతో.. ఇటు టీడీపీలో లేకుండా.. అటు వైసీపీలో చేరలేకుండా.. గంటా శ్రీనివాసరావు రాజకీయ భవిష్యత్తు రెంటికీ చెడ్డ రేవడిగా మారిందంటున్నారు.

## పీఆర్సీ నివేదికను ఇవ్వాలి

అమరావతి నవంబర్ 11, (న్యూస్ పల్స్)జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణుతో ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశం ముగిసింది. ఏపీ జేఏసీ ఛైర్మన్ బండి శ్రీనివాసరావు మీడియాకు వివరాలు వెల్లడించారు. వెంటనే పీఆర్సీ నివేదికను బయటపెట్టాలని కోరాం. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లోని సభ్య సంఘాల మెంబర్ షిప్ వివరాలు కూడా కోరాం. సీఎంఓ అధికారులతో పీఆర్సీ నివేదికపై చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని చెప్పారు. పీఆర్సీ నివేదికను ఇప్పుడే ఇవ్వలేమని శశిభూషణ్ చెప్పారు. నా చేతుల్లో ఏం లేదు.. సీఎం, సీఎస్ చేతుల్లోనే అంతా ఉందని శశిభూషణ్ స్పష్టంగా చెప్పారు. రెండు జేఏసీలు కలిసినప్పుడు వెంకట్రామిరెడ్డిని కూడా మాతో కలవాలని కోరాం. బేషజాలు పక్కన పెట్టాలని కోరాం. మా మీద ఏ ఆరోపణలు చేసినా మేం స్పందించాల్సిన అవసరం లేదు. మేం మా దారి తప్పం.. కలిసి రావాలని వెంకట్రామిరెడ్డిని కోరుతున్నాం. పీఆర్సీ నివేదిక ఇవ్వడానికి కూడా ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తోందంటే మాకు అనుమనాలు వస్తున్నాయి. ప్రభుత్వమే చంద్రశేఖర్ రెడ్డికి సలహాదారు పదవి ఇచ్చిందని అన్నారు. ఏపీ అమరావతి జేఏసీ ఛైర్మన్ . బొప్పరాజు మాట్లాడుతూ పీఆర్సీ నివేదికను ప్రభుత్వం ఎందుకు దాచిపెడుతుందో అర్థం కావడం లేదు. పీఆర్సీ నివేదికను మేమూ స్టడీ చేయాలి. మా డిమాండ్లు ఆ నివేదికలో ఉందో లేదో మాకూ తెలియాలి కదా..? పీఆర్సీని వెంటనే అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా..? లేదా..? రేపటి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో పీఆర్సీ గురించే ప్రధానంగా ప్రస్తావిస్తాం. వెంకట్రామిరెడ్డి కూడా మా సోదరుడే.. ఉద్యోగుల కోసమే మా ప్రయత్నం. పెద్ద జేఏసీలుగా ఉన్న మేం ఏకమై పీఆర్సీ కోసం ఉద్యమిస్తున్నాం కాబట్టి.. పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరేం విమర్శలు చేసినా మేం పట్టించుకోం. పీఆర్సీ వ్యవహారాన్ని పక్క దారి పట్టించేలా వెంకట్రామిరెడ్డి ప్రయత్నిస్తున్నారు. వెంకట్రామిరెడ్డి ఏదో లబ్ధిని ఆశించే పక్క దారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

## నాదెండ్ల దగ్గరే ఆగిపోతున్నారు

విజయవాడ, నవంబర్ 11, (న్యూస్ పల్స్)జనసేనలో గత రెండున్నరేళ్ల నుంచి చే?రికలు లేవు. బీజేపీలో చేరుతున్న నేతలు జనసేలోకి ఎందుకు రావడం లేదు. ప్రధానంగా కొన్ని సామాజికవర్గానికి చెందిన నేతలు జనసేనలోకి వచ్చేందుకు మొగ్గు చూపుతున్నారు. వీరిలో కమ్మ, కాపు, రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలు కూడా ఉన్నారు. కానీ వారి విషయం జనసేన అధినేత పవన్ కల్యాణ్ వరకూ వెళ్లడం లేదంటున్నారు. నాదెండ్ల మనోహర్ వారికి అడ్డుగా ఉన్నారన్న టాక్ జనసేన పార్టీలో బలంగా విన్పిస్తుంది. పవన్ కల్యాణ్ కు చెవి, ముక్కు, గొంతు అన్నీ నాదెండ్ల మనోహర్. ఆయన ఏం చెబితే పవన్ అది చేస్తారు. నాదెండ్ల మనోహర్ ను పవన్ కల్యాణ్ అలా నమ్మారు. సామాజికవర్గం కాకపోయినా రాజకీయ వ్యూహాలను నాదెండ్ల రచిస్తారన్నది పవన్ కల్యాణ్ విశ్వాసం. అందుకే పార్టీలో ఆయనకు అంత ప్రయారిటీ ఇచ్చారు. నాదెండ్ల మనోహర్ వైఖరికి విసుగు చెంది అనేక మంది పవన్ సొంత సామాజికవర్గం నేతలే పార్టీని విడిచి వెళ్లిపోయారు. ఇక ఇటీవల జనసేన అధినేత కొంత స్పీడ్ పెంచారు. టీడీపీతో పొత్తు ఉంటుందన్న సంకేతాలు కూడా వస్తున్నాయి. దీంతో కొందరు నేతలు నేరుగా పవన్ కల్యాణ్ ను అప్రోచ్ అయ్యేందుకు ప్రయత్నించారట. వారిలో కొందరికి నాదెండ్ల మనోహర్ ను సంప్రదించాలని సూచించారట. కానీ నాదెండ్ల మనోహర్ మాత్రం వారి చేరికకు ఇంత వరకూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదని తెలిసింది. మరికొందరు నేతలు పవన్ కల్యాణ్ నేరుగా దొరకకపోవడంతో నాదెండ్లను సంప్రదించడంతో గేటు బయటనుంచే పంపేస్తున్నారన్న టాక్ నడుస్తోంది. సరైన నేత మరొకరు వస్తే తనకు పవన్ దూరమవుతారని నాదెండ్ల మనోహర్ కు భయం పట్టుకుందా? అన్న అనుమానం కలుగుతుంది. పవన్ కల్యాణ్ కూడా చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉత్తరాంధ్రకు చెందిన ఒక రాజకీయ నేతకు ఇటీవల నాదెండ్ల మనోహర్ నుంచి అలాంటి ఇబ్బందే ఎదురయింది. మొత్తం మీద నాదెండ్ల మనోహర్ నేతలను పవన్ కల్యాణ్ వద్దకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారన్న విమర్శలు అయితే విన్పిస్తున్నాయి. అందుకే ఇంతవరకూ జనసేనలో సరైన నేత చేరకపోవడానికి కారణం.

# ఎమ్మెల్సీల కోసం కసరత్తు

విజయవాడ, నవంబర్ 11, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందుకోసం కసరత్తు ముమ్మరం చేసింది. మొత్తం 14 స్థానాలు ఖాళీలు ఉండగా, పదుల సంఖ్యలో ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీ అధిష్టానం.. జిల్లాల వారీగా నేతల వడబోతను చేపట్టింది. ఇందుకోసం అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను ఖరారు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు కొందరి పేర్లు ఖరారు అయ్యినట్లు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి.ఓఒఅ కోటాలో 3 ఖాళీలు..! స్థానిక సంస్థల కోటాలో 11 ఖాళీలు..! అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది వైసీపీ. అసెంబ్లీ, స్థానిక సంస్థల్లో జఅఖదే పూర్తి మెజార్టీ ఉండటంతో ఈ 14 స్థానాల్లోనూ విజయం నల్లేరుపై నడకే అని పార్టీవర్గాలు భావిస్తున్నాయి. దాదాపు అన్ని కూడా ఏకగ్రీవం అయ్యే ఛాన్స్ కనిపిస్తుంది. అందుకే క్యాండిడేట్ల ఎంపికపై ఆచితూచి వ్యవహరిస్తోంది హైకమాండ్. అన్ని ఈక్వేషన్స్‌ను పరిగణలోకి తీసుకుంటున్నారు. ఇప్పటికే పలువురి పేర్లు ఖరారైనట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.అభ్యర్థుల ఎంపిక విషయంలోరాజకీయ, సామాజిక సమీకరణాలు, జిల్లాల్లో ఉన్న ప్రాధాన్యతతో పాటు.. పార్టీ విధేయుతకు పెద్దపీట వేస్తున్నారు.ఎమ్మెల్యే కోటాలో కడప జిల్లాకు చెందిన తాజా మాజీ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, శ్రీకాకుళం జిల్లా నుండి పాలవలస విక్రాంత్, కర్నూలు జిల్లా నుంచి ఇసాక్ పేర్లు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక, స్థానిక సంస్థల విషయానికి వస్తే.. గుంటూరు జిల్లా నుంచి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మర్రి రాజశేఖర్, కృష్ణా జిల్లాలో తలశిల రఘురాం, ప్రకాశం జిల్లా నుంచి రంగనాథబాబు, వైజాగ్ నుంచి వంశీ కృష్ణ యాదవ్, విజయనగరం జిల్లా నుంచి ఇందుకూరి రఘురాజు, తూర్పుగోదావరి నుంచి అనంతబాబు, చిత్తూరు జిల్లా భరత్ పేర్లు ప్రచారంలో ఉన్నాయి.అయితే, 14 స్థానాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం వరకు కేటాయించే అవకాశం ఉంది. ఒకటి రెండు రోజుల్లో ఎంపిక ప్రక్రియ పూర్తికానుందని తెలుస్తోంది. ఆ వెంటనే అధికారికంగా అభ్యర్థుల పేర్లను ప్రకటించే అవకాశముందని పార్టీవర్గాలు చెబుతున్నాయి.ఇషాక్ భాషా కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముందు చూపుతోనే వెళుతున్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసినట్లు కనపడుతుంది. కర్నూలు జిల్లా నంద్యాలకు చెందిన ఇషాక్ భాషా కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. తాను అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జగన్ మైనారిటీలకు పదవుల విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ పదవులను గతంలో ముగ్గురికి కేటాయించారు ఇషాక్ భాషాకు కూడా ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం రాజకీయ ఎత్తుగడేనన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. కర్నూలు పట్టణ నియోజకవర్గం తొలి నుంచి వైసీపీకి అండగా ఉంటూ వస్తుంది. జిల్లాలో అనేక నియోజకవర్గాల్లో ముస్లింలు గెలుపోటముల్లో కీలకంగా మారుతున్నారు. మైనారిటీలను వచ్చే ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో తమ వైపు తిప్పుకునేందుకు జగన్ ఇషాక్ భాషాకు ఇచ్చారన్న టాక్ పార్టీలో వినపడుతుంది.కర్నూలు పట్టణ ఎమ్మెల్యేగా వైసీపీ నుంచి ఇప్పటికే హాఫీజ్ ఖాన్ ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయనకు సీటు ఇవ్వడంతో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కర్నూలు పట్టణంలో ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. కర్నూలు మాత్రమే కాకుండా నంద్యాల, ఆళ్లగడ్డ, ఆదోని, డోన్ వంటి ప్రాంతాల్లో ముస్లింల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. దీంతోనే ఇషాక్ భాషాను ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని భావిస్తున్నారు.నంద్యాల మార్కెట్ యార్డు ఛైర్మన్ గా ఇషాక్ భాషా ప్రస్తుతం ఉన్నారు. నంద్యాలలో టీడీపీకి ముస్లిం నేతలు ఎక్కువగా ఉన్నారు. టీడీపీకి ఎన్ఎండీ ఫరూక్ నేతగా ఉన్నారు. నంద్యాలలో పార్టీ మరింత బలపడాలంటే ఇషాక్ ను ఎమ్మెల్సీగా చేయాలని జగన్ నిర్ణయించినట్లు తెలిసింది. గతంలో నంద్యాల పర్యటనలో భాగంగా ముస్లింలకు ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చారని, దానిని నిలబెట్టుకున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు.

# అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న ప్రతిపక్ష పార్టీలు



## మంత్రి అళ్ల నాని

ఏలూరు నవంబర్ 11, (న్యూస్ పల్స్) ఆకివీడు నగర పంచాయతీ ఎన్నికల్లో వైస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా ఆకివీడు ఎన్నికలు పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని వైస్సార్సీపీ నాయకులతో సమావేశమైయారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాధ్ రాజు, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, బీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, నరసాపురం ఎమ్మెల్యే ముదినూరి ప్రసాద్ రాజు, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఎంబీసీ చైర్మన్ వీరన్న,జడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, మాజీ చైర్మన్ మేక శేషుబాబు, డీసీసీబీ చైర్మన్ నరసింహారాజు,,పాతపాటి సర్రాజు, గోకరాజు రామరాజు, యోగేంద్ర బాబు,గుబ్బల తమ్మయ్య తదితరులు హాజరయ్యారు. మంత్రి అళ్లనాని మాట్లాడుతూ మొదటి సారిగా ఆకివీడు నగర పంచాయతీకి జరుగుతున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ జండా ఎగురు వేయడానికి పార్టీ శ్రేణులు అందరూ సైనికులా పని చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి వెళ్లిఎన్నికలు ప్రచారంలో ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేసారు. ముఖ్యమంత్రి కి ప్రజల్లో పెరుగుతున్న జనఆదరణ చూసి తట్టుకోలేక ప్రతిపక్షం కుట్రలు పన్నుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవాలని ఏదో రకంగా ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్నాయి. ఆకివీడు ప్రజలు విజ్ఞనులు... జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పధకాలు అందుతున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పధకాలు ప్రజలకు వివరించి ఓట్లు అడిగే హక్కు వైస్సార్సీపీకే ఉంది. రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లో వైస్సార్సీపీ ఘన విజయం సాధించింది. ఎన్నికలు ఎప్పుడు జరిగిన ప్రజలు వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలు పక్షాన నిలబడిన నాయకుడు సీఎం వైస్ జగన్మోహన్ రెడ్డి. కరోనా సమయంలో కూడ చేప్పిన పథకాన్ని ప్రతి పేద కుటుంబానికి అందించిన దేశంలో ఏకైక నాయకుడు సీఎం వైస్ జగన్మోహన్ రెడ్డి. అసత్య అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు గుణపాఠం చేప్పడానికి సిద్ధంగా ఉన్నారు. సీఎం వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో పెరిగిన ఆదరణ చూడలేక ప్రతిపక్షల్లో అసూయ పెరిగిపోతుంది. పరిపాలన మరింత సులువు చేసి ప్రజల వద్దకే పరిపాలన అందిస్తూ గ్రామ, వార్డు సచివాలయం ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పరిపాలనను అందించడం జరుగుతుందని చెప్పారు.

# రామవరప్పాడులో దొంగలు హల్ చల్

విజయవాడ నవంబర్ 11, (న్యూస్ పల్స్)రామవరప్పాడులో దొంగలు హల్ చల్ చేసారు. వ్యాపారులను బురిడీ కొట్టించి దొంగతనానికి తెగబడ్డారు. దుండగులు మూడు షాపులో మొబైల్ ఫోన్లు చోరీ చేసారు. మూడు ఐఫోన్లు చోరీ అయినట్లు గుర్తించారు. చోరీ దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. గత కొంతకాలంగా ఏలూరు రోడ్డు, బందరు రోడ్డులలో వరుస చోరీలు జరగడంతో షాపుల యజమానులు అందోళనలో వున్నారు. ..

# అనంతపురం లో దారుణ హత్య

అనంతపురం నవంబర్ 11, (న్యూస్ పల్స్)అనంతపురం జిల్లా రుద్రంపేట లో గురువారం నాడు దేవేంద్ర అనే వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. మృతుడు రౌడీ షీటర్. హత్యకు ఆర్థిక లావాదేవీలు కారణం గా పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు మృతుడి స్నేహితుడు లక్ష్మి నారాయణను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# చదలవాడలో ఉద్రిక్తత

ఒంగోలు నవంబర్ 11, (న్యూస్ పల్స్)ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు నుంచి రాజధాని రైతుల పదకొండవ రోజు మహాపాదయాత్ర గురువారం ఉదయం ప్రారంభమైంది. పాదయాత్రకు రాజధాని రైతులను మాత్రమే పోలీసులు అనుమతిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి స్థానికులు రాకుండా ఎక్కడికక్కడ బారీకేడ్లు ఏర్పాటు చేశారు. పాదయాత్ర చదలవాడ చేరుకోగానే ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల బ్యారీకేడ్లను దాటుకుని స్థానికులు రావడంతో పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేసారు. సాధ్యం కాకపోవడతో వారిపై లాఠీఛార్జ్ చేసారు. లాఠీఛార్జ్ లో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. పలువురు టీడీపీ నేతలను హౌస్ అరెస్టులు చేసినట్లు సమాచారం

# లాఠీ చార్జ్ ను ఖండించిన లోకేష్

అమరావతి నవంబర్ 11, (న్యూస్ పల్స్)చదలవాడ వద్ద పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న వారిపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం దారుణమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఖండించారు. పోలీసుల దాడిలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలి. న్యాయస్థానాల ఉత్తర్వులను ధిక్కరిస్తూ ఉద్యమకారులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అయన అన్నారు. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకూ అమరావతి రైతులు చేపట్టిన మహాపాదయాత్ర జగన్ సర్కారుకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. పోలీసుల్ని ప్రయోగించి పాదయాత్రకి అడుగడుగునా ఆటంకాలు కల్పించడం న్యాయమా? హైకోర్టు అనుమతితో చేస్తున్న పాదయాత్రకి ఖాకీల ఆంక్షలు ఎందుకో? ఎండనక, వాననక ఏడుకొండలవాడి సన్నిధికి పాదయాత్రగా వెళ్తుంటే, వారికి సంఘీభావం తెలపడమూ నేరమా అని అయన ప్రశ్నించారు.

# విజయలక్ష్మిని పరామర్శించిన ఎస్పీ

అనంతపురం నవంబర్ 11, (న్యూస్ పల్స్)అనంతపురంలో విద్యార్థులకు పోలీసులకు మద్య జరిగిన ఘర్షణలో గాయపడిన విజయలక్ష్మి అనే విద్యార్థిని ఎస్పీ పకీరప్ప పరామర్శించారు. ముందుగా విద్యార్ధి అదృశ్యంపై వచ్చిన వదంతుల నేపద్యంలో విద్యార్ధి స్పందించిన తీరును ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.పోలీసుల తీరుపై ఆరోపణలు వచ్చిన తరుణంలో విద్యార్ది వాస్తవాలను తెలియచుసి ఆదర్శంగా నిలిచిందని ఎస్పీ అభినందించారు. నేటి తరం విద్యార్థులు ఉన్నత ఆశయాలతో పాటుగా విద్యార్థి దశలోనే మంచి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్ధిపై దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# చిత్తూరు వ్యాప్తంగా వానలు

తిరుపతి నవంబర్ 11, (న్యూస్ పల్స్)బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారింది. గత అర్ధరాత్రి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలకు రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తిరుపతిలోని మాధవ్ నగర్ వర్షపు నీరు ఇళ్లలోకి ప్రవేశించింది. డీఆర్ మహల్ , రైల్వే అండర్ బ్రిడ్జి పశ్చిమ కింద భారీగా నీరు నిలిచిపోయింది. శ్రీనివాస కల్యాణమండపాల వద్ద రోడ్డుపై నీరు భారీగా నిలిచిపోయింది. ఎక్కడ చూసినా వర్షం కారణంగా నీళ్లతో నిండిపోయిన గుంతలు తెలియక పడిపోతున్న వాహనదారులు. ఇది తిరుపతి నగరంలో నెలకొన్న తాజా పరిస్థితి. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తిరుపతి నగరం తయారయింది. పేరుకే స్మార్ట్ సిటీ ఎక్కడ చూసినా గందరగోళం రోడ్లు దెబ్బతినిపోయాయి. తిరుపతి నడిబొడ్డున ఉన్న మధురానగర్ లో చినుకు పడితే చాలు చెరువులా మారిపోతుంది. ఈ పరిస్థితి నుంచి ఎలా బయటపడాలో అర్థం కాక స్థానికులు అయోమయంలో ఉన్నారు. వర్షం వచ్చిందంటే డ్యూటీకి వెళ్లాల్సిన ఉద్యోగులు, స్కూలుకు వెళ్లాల్సిన పిల్లలు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు. నడుము లోతు నీళ్ళు, డ్రైనేజీ నీళ్లతో దుర్గందం. వెరసి ఈ ప్రాంతమంతా తీవ్ర ఇబ్బందులు నెలకొని ఉన్నాయి. ఈ ప్రాంతం గురించి తెలియని వాహనదారులు ఆటోలు, కార్లు, స్కూటర్లు ఇక్కడ పార్క్ చేస్తే మునిగిపోవడం ఖాయం. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిన మున్సిపల్ యంత్రాంగం చేష్టలుడిగి పోయింది. జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం సమీపంలో అన్నదానభవనం పక్కన గల పురాతన భారీ చింత చెట్టు భారీ వర్షానికి విద్యుత్ వైర్లు పై కూలిపోయింది దీనితో తలకోనలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడడం జరిగింది. సిబంది వెంటనే సంబంధిత విద్యుత్ ఏఈ కి స్థానికులు సమాచారం అందించడంతో విద్యుత్ సిబ్బంది వెంటనే స్పందించి మరమ్మతులు చేయడానికి ప్రయత్నం చేశారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల ధర్నా

## మద్దతు తెలిపిన ఏబీవీపీ

పుట్టపర్తి నవంబర్ 11, (న్యూస్ పల్స్)అనంతపురం జిల్లా ఓబులదేవరచెరువు మండల కేంద్రంలోని వెంకటసాయి ఐటీఐ యాజమాన్యం విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తుండటంతో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఏబీవీపీ నాయకులు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ఓ.డి.చెరువు మండల పరిధిలోని గ్రామాలలోని విద్యార్థుల ఇంటి దగ్గరికి వెళ్లి మాయమాటలు చెప్పి కళాశాలలో చేర్పించేటప్పుడు ఓ రకంగా, చేరిన తర్వాత ఓ రకంగా విద్యార్థులతో వ్యవహరించడం సరికాదని అన్నారు. విద్యార్థులను పీడిస్తూ అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న వెంకట సాయి ఐటిఐ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గతంలో స్థానిక తహాశీల్దారుకు ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. అధిక పీజులు వసూలు చేస్తూ విద్యార్థుల నడ్డి విరుస్తున్న ఐటీఐ పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు.

# వర్షాలకు చెరువులవుతున్న రోడ్డు

నెల్లూరు నవంబర్ 11, (న్యూస్ పల్స్)నెల్లూరు జిల్లాలో తుఫాన్ ఒకవైపు విధ్వంసం సృష్టిస్తుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం మరోవైపు ఇబ్బందులు పెడుతుందని ప్రజలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండున్నర ఏళ్ల కాలంలో రోడ్ల పై తట్ట మట్టి వేయలేదు. రోడ్ల రిపేర్లు లేనేలేదు. కొత్త రోడ్లు కలల కూడ ఉహించలేమని అంటున్నారు. మంత్రులు,ఎమ్మెల్యేలు అధికారులు, విఐపిల ఇళ్ల మధ్యలో రోడ్లు కూడ చండాలంగా తయారయ్యాయి. తుఫాన్, గాలులు, భారీ వర్షాలతో ఇళ్ల మధ్యలో మినీ చెరువులు తయారై పోయాయి. స్థానిక ఎన్నికల్లో నేతలు బిజీగా ఉండటంతో నెల్లూరు ప్రజలు సినిమా కష్టలు పడుతున్నారు. రైతులు వందల కోట్ల పంటలు నష్టపోయిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు మండిపడుతున్నారు. జోరు వానకు ఇళ్లు కదిలే పరిస్థితి లేక పేదలు పస్తులుంటున్నారు.

# చైనాలో కరోనా కలకలం..



బీజింగ్: చైనాలో మరోసారి కరోనా కలకలం రేపుతున్నది. ఆకస్మికంగా వైరస్ వ్యాప్తిస్తున్నది. ఆ దేశ రాజధాని బీజింగ్‌లో కూడా కరోనా కేసులు పెరుగుతున్నాయి. బీజింగ్‌లోని సెంట్రల్ జిల్లాలైన చాయాంగ్, హైడియన్‌లలో గురువారం ఆరు కొత్త కేసులు నమోదయ్యాయి. ఇటీవల ఈశాన్య జిలిన్ ప్రావిన్స్‌లో వైరస్ సోకిన వ్యక్తుల సన్నిహితుల నుంచి వ్యాపించినట్లు స్థానిక

## బీజింగ్‌లో మాల్, హౌసింగ్ కాలనీల మూత

మీడియా పేర్కొంది.మరోవైపు వైరస్ నియంత్రణకు చైనా అధికారులు చర్యలు చేపడుతున్నారు. కరోనా సోకిన వ్యక్తిని కలిసిన ఒక వ్యక్తి సందర్శించిన డాంగ్‌చెంగ్‌లోని రాఫెల్స్ సిటీ మాల్‌ను బుధవారం సాయంత్రం మూసివేశారు. అందులోని సిబ్బంది, కస్టమర్లకు కరోనా పరీక్ష నిర్వహించే వరకు బయటకు పంపలేదు. గురువారం కూడా ఆ మాల్ మూసివేత కొనసాగింది.కాగా, ఐదు హౌసింగ్ కాలనీలు, ఒక ప్రాథమిక పాఠశాల, రెండు అధికార కార్యాలయాల వద్ద లాక్‌డౌన్ విధించారు. ఆ కాలనీ వాసులకు సామూహికంగా కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. లాక్‌డౌన్ విధించిన హౌసింగ్ కాలనీల్లోని ప్రజలకు ఫుడ్ ప్యాకెట్లు అందజేశారు.చాయోయాంగ్, హైడియన్ జిల్లాల్లో కరోనా వ్యక్తులను కలిసిన 280 మందికిపైగా వ్యక్తులను గుర్తించామని, 12,000 మందికిపైగా స్క్రీనింగ్ చేసినట్లు ఆ దేశ ఆరోగ్య అధికారులు తెలిపారు. ‘ఈరోజు చాలా కీలకమైన రోజు. వీలైనంత త్వరగా వ్యాప్తి మూలాన్ని కనుగొనడం అవసరం’ అని ఒక ప్రభుత్వ అధికారి ప్రకటించారు.దేశీయంగా ప్రయాణాలు బాగా పెరిగిన నేపథ్యంలో చైనాలో మరోసారి కరోనా వ్యాప్తి చెందుతున్నదని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరస్ కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కరోనా ప్రభావిత ప్రాంతాల్లో రైళ్లు, విమాన సర్వీసులను రద్దు చేశారు. దేశ సరిహద్దుల మూసివేత కూడా కొనసాగుతున్నది.

# ఇద్దరు యువకులపై పోక్సో కేసు నమోదు

ఏలూరు నవంబర్ 11, (న్యూస్ పల్స్)పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మండలం లోని ఒక గ్రామానికి చెందిన బాలికను మాయమాటలు చెప్పి, తీసుకువెళ్లిన ఇద్దరు యువకులపై లక్కవరం పోలీసులు.పోక్సో కేసు నమోదు చేసారు. తన తాత వద్ద ఉంటున్న బాలికను వంశీ అనే యువకుడు ప్రేమిస్తున్నానని వెంటపడి వేధిస్తున్నాడు. మంగళవారం రాత్రి విజయ్ అనే వ్యక్తి సహకారంతో బాలికను వంశీ ఇంటి నుండి బయటకు తీసుకువెళ్లాడు. తరువాత తల్లితండ్రులు బాలిక ఆచూకీ తెలుసుకుని ఇంటికి తీసుకు వచ్చారు. ఇంట్లో తల్లిదండ్రులు బాలికను మందలించారు. దాంతో జరిగిన విషయం చెప్పిన బాలిక చెప్పింది. బాలిక తల్లిదండ్రులు లక్కవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. వంశీ, విజయ్ లపై పోక్సో కేసు లక్కవరం పోలీసులు నమోదు చేసారు.

# ఫడ్నవిస్‌కు నవాబ్ మాలిక్ మేనల్లుడు లీగల్ నోటీసు



ముంబై: మాజీ సీఎం దేవంద్ర ఫడ్నవిస్‌కు, మహారాష్ట్ర మంత్రి, ఎన్‌సీపీ నేత నవాబ్ మాలిక్‌కు మధ్య కొనసాగుతున్న ఆరోపణల పర్వం అంతకంతకూ ముదురుతోంది. తాజాగా నవాబ్ మాలిక్ మేనల్లుడు సమీర్ ఖాన్ సైతం దీనికి తోడయ్యారు. తన పరువుకు భంగం కలిగించేలా ఫడ్నవిస్ తప్పుడు ఆరోపణలు చేశారంటూ ఆయనకు లీగల్ నోటీసు పంపారు. తనను మానసికంగా టార్చర్ పెట్టి, మానసిక సంక్షోభానికి, ఆర్థిక నష్టానికి గురిచేసినందున రూ.5 కోట్లు పరిహారం డిమాండ్ చేశారు.కాగా, ఇప్పటికే ఫడ్నవిస్, మాలిక్ మధ్య ఆరోపణలు తారాస్థాయికి చేరుకున్నాయి. దీపావళి బాంబు పేలుస్తున్నానంటూ ఫడ్నవిస్ ఇటీవల నవాబ్‌మాలిక్‌పై సంచలన ఆరోపణలు చేశారు. దావూద్ గ్యాంగ్‌తో మాలిక్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ముంబై పేలుళ్లో జైలు శిక్ష అనుభవిస్తున్న దోషుల దగ్గరి నుంచి నవాబ్‌మాలిక్ చవగ్గా ఆస్తులను కొనుగోలు చేశారని ఆరోపించారు. నవాబ్‌మాలిక్ దగ్గర ఉన్న ఆస్తుల్లో నాలుగు ఆస్తులు అండర్‌వాల్డ్‌తో లింక్ ఉన్నాయని ఆరోపించారు. దీనిపై దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. దీనికి ప్రతిగా నవాబ్ మాలిక్ ‘హైడ్రోజన్ బాంబు’ పేరుతో ఫడ్నివిస్‌పై ఆరోపణలు ఎక్కుపెట్టారు. ఫడ్నవిస్ హయాంలో ఆయన సహకారంతో మహారాష్ట్రలో నకిలీ కరెన్సీ రాకెట్ నిరాఘాటంగా సాగిందన్నారు. దావూద్‌తో సంబంధాలున్న రియాన్ భాటిని రెండు రోజుల్లోనే వదిలేశారనీ , చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన హైదర్ అజాంను మౌలానా అజాద్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా, నాగపూర్‌కు చెందిన నేరస్థుడు మున్నా యాదవ్‌ను నిర్మాణ రంగ కార్మికుల బోర్డుకు చైర్మన్‌గా నియమించారని అన్నారు.

# ఉద్యోగ సంఘాల ఆందోళనలు

విజయవాడ, నవంబర్ 11, (న్యూస్ పల్స్)ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చింది. సచివాలయ ఉద్యోగులతో చర్చలు జరిపేందుకు సిద్ధమైంది. మరి కాసేపట్లో ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం భేటీ కాబోతోంది. జేఏసీ నేతలకు జీఏడీ కార్యదర్శి శశిభూషణ్ ఫోన్ చేశారు. దీంతో.. శాఖల వారీగా డిమాండ్లపై అధికారులను కలిసేందుకు సిద్ధమవుతున్నారు ఉద్యోగ సంఘాల నేతలు. మరోవైపు.. చర్చలు ఫలించకపోతే ఏం చేయాలనే దానిపై ఉద్యోగ సంఘాలు రెడీ అవుతున్నాయి. ఏపీ సచివాలయంలో హీట్ పెరుగుతోంది. పీఆర్సీ ఇవ్వరా.. ఉద్యోగుల సమస్యలు పట్టించుకోరా.. అంటూ ఏకంగా నిరసనకు దిగారు ఉద్యోగ సంఘం నేతలు. నిన్న సుమారు ఐదు గంటలుగా సెక్రటేరియట్‌లో బైఠాయించారు. పీఆర్సీపై క్లారిటీ ఇచ్చేవరకు కదిలేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు.పదకొండవ పీఆర్సీ రిపోర్టును ఎందుకు బయటపెట్టడం లేదని ఉద్యోగ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. పీఆర్సీ ఇచ్చి ఎనిమిదేళ్లు పూర్తైంది. పే రివిజన్ చేయకపోతే.. చిన్న ఉద్యోగులు ఎలా బతకాలంటూ ప్రశ్నిస్తున్నారు. ఓట్లేసి సీఎంని గెలిపిస్తే.. మా సమస్యలపై పట్టించుకోరా అంటూ నిలదీస్తున్నారు.ఉద్యోగ సంఘాల జేఏసీ లీడర్ బండి శ్రీనివాసరావు సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని తాము కూడా ఓట్లేశామ్, ఇప్పుడు మాకేంటీ ఖర్మ అంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పదకొండో పీఆర్సీ రిపోర్ట్‌ను బయటపెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు బొప్పరాజు.పీఆర్సీ నివేదిక బయటపెట్టమంటే ఎందుకు భయపడుతున్నారంటూ ఉద్యోగ సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. పీఆర్సీ రిపోర్ట్‌ను బహిర్గతం చేయడానికే భయపెడితే.. ఎలా ఇంప్లిమెంట్ చేస్తారంటూ నిలదీస్తున్నారు. ఉన్నతాధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు.

# నవంబర్ 14 నుండి 54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

తుగ్గలినవంబర్ 11, ( విభారె) : నవంబర్ 14వ తేదీ నుండి 54 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను 7 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తుగ్గలి శాఖ గ్రంథాలయ అధికారి రామ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం రోజున గ్రంథాలయ అధికారి విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ నెహ్రూ జయంతి,14వ తేదీన గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అవుతాయని ఆయన తెలియజేశారు. గ్రంథాలయ వారోత్సవాలలో



భాగంగా 15వ తేదీన వివిధ నాయకుల జీవిత చరిత్ర పుస్తక ప్రదర్శన కార్యక్రమం,16వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర పై 7 మరియు 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,17వ తేదీన 5 మరియు 6వ తరగతి విద్యార్థులకు ఏదైనా స్వతంత్ర సమరయోధుల చిత్రలేఖనం పోటీలు,18వ తేదీన 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు,19వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమం,చివరిగా 20వ తేదీన వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతి ప్రధానం, అదేవిధంగా ప్రశంసాపత్రాలు అందజేయడం జరుగుతుందని తుగ్గలి శాఖ లైబ్రేరియన్ రామ్ కుమార్ తెలియజేశారు.

# శ్రీ శ్రీ నరసింహ స్వామి రాజ గోపురంకు లక్ష రూ విరాళాలు



కౌతాళం నవంబర్ 11, ( విభారె) మండల పరిధిలో ఉరుకుంద గ్రామంలో వెలసిన పుణ్యక్షేత్రం ఉరుకుంద శ్రీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం .భక్తుల పాలిటి కల్పవృక్షమై భక్తుల కోరికలను తీర్చే ఆరాధ్యదైవం గా నరసింహ స్వామి కొలుస్తారు. గురువారం శ్రీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రంకు బళ్లారి గ్రామస్తులు అశోక్ కుమార్ దేవిశెట్టి వారి కుటుంబ సభ్యులు శ్రీ నరసింహస్వామి దైవ దర్శనం చేసుకున్నారు. అనంతరం వారు ఆలయ అధికారులకు రాజగోపురం నకు లక్ష రూపాయలు ఆన్లైన్లో లో విరాళం అందజేశారు. దేవస్థానం తరఫున ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఫల ప్రసాదాలను అందజేశారు. వారిని శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.వారు మాట్లాడుతూ మొక్కుబడిగా మొక్కులు తీర్చుకున్నామని తెలిపారు.

# వరద ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు



## కమిషనర్ దినేష్ కుమార్

నెల్లూరు నవంబర్ 11, ( విభారె) : .నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపుకు గురైన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతున్నామని కమిషనర్ దినేష్ కుమార్ తెలిపారు. వరద ముంపుకు గురైన మాగుంట లే అవుట్ అండర్ బ్రిడ్జ్, వనంతోపు కూడలి, అయ్యప్పగుడి, మినీ బైపాస్ తదితర ప్రాంతాలను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా వరద ప్రవాహం సాఫీగా జరిగేలా సిబ్బందితో పూడికతీత పనులు చేయిస్తున్నామని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నిలిచిపోయిన వరద నీటిని మోటర్ల ద్వారా తొలగించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు. వరద ముంపు ప్రాంతాలను గుర్తించి స్థానికులకు అవసరమైన మంచినీటి, ఆహార వసతులు కల్పించడంతో పాటు, ప్రమాద స్థాయిని బట్టి సురక్షిత కేంద్రాలకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వరద నీరు ఇళ్లలోకి చేరకుండా, రోడ్డు రవాణా మార్గాలకు ఆటంకం కలుగకుండా అనుక్షణం పర్యవేక్షిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు.

# ప్రతిభ హై స్కూల్ లో నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలు




కౌతాళం నవంబర్ 11, ( విభారె). మండల కేంద్రంలో ప్రతిభ హై స్కూల్ లో నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలు కరస్పాండెంట్ దూద్ భాష ఆధ్వర్యంలో ఘనంగా బాల బాలికలు జరుపుకున్నారు గురువారం నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా మన దేశం తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వేషధారణతో గ్రామంలో వీధి వీధుల్లో భారీగా

## సమరయోధుల అడుగుజాడల్లో నడవాలిడిప్యూటీ

ఊరేగింపు నిర్వహించారు ఈ ఊరేగింపులో స్వతంత్ర సమరయోధులు వారి వేష ధారణతో ప్రజలను ఎంతో ఆకర్షించరు. ఈ ముఖ్య వేడుకలకు డిప్యూటీ తాసిల్దార్ రమేష్ రెడ్డి అధ్యక్షత వహిస్తూ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం సభావేదిక మాట్లాడుతూ అందరికీ ఎడ్యుకేషన్ డే శుభాకాంక్షలు తెలియజేశారు మన మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 1888 నవంబరు 11న జన్మించారు 1912లో అల్ హిలాల్ ఫార్ హిందూ ముస్లిం యూనిటీ అనే ఉర్దూ పత్రికను ప్రారంభించారు. స్వతంత్ర సమరయోధులు గా పనిచేశారని విద్యావేత్తగా పేరుగాంచారు. మన దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా నేషనల్ ఎడ్యుకేషన్ రోజుగా మనం జరుపుకుంటున్నామని 1992లో ఆయనకు భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాషా డిప్యూటీ తహసీల్దార్ రమేశ్వర్ రెడ్డి ఆర్ ఐ భీమేష్ మరియు టీచర్లు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# ఉదయగిరి వద్ద 8 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్




తిరుపతి(నవంబర్ 11, ( విభారె) :, నెల్లూరు అటవీ పరిధిలోని ఉదయగిరి మండలం కొత్తపల్లి సమీపంలో ఎనిమిది ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు ను రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వీరి నుంచి ఎనిమిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ మేడా సుందరరావు ఆదేశాలు మేరకు డీఎస్పీ మురళీధర్ సూచనలతో ఆర్ ఐ ఆలీబాషా బుధవారం రాత్రి నుంచి ఉదయగిరి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. గురువారం తెల్లవారుజామున కొత్తపల్లి బీట్ పరిధి లో ముగ్గురు అనుమానిత వ్యక్తులు కనిపించారు. వారిని విచారించగా చెన్నై కు రవాణా చేయడానికి సిద్ధంగా ఉంచిన ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని ఆనంతసాగరం మండలం లింగనగుంట కు చెందిన పోలూరు సరసింహులు (37), ఉదయగిరి మండలం బండగాని పల్లి కి చెందిన నల్లు నాగయ్య (37), దుత్తలూరు జోన్ చింతలగుంట కు చెందిన దుగ్గిబోయిన రవి (48) లు గా గుర్తించారు. వీరిని అరెస్టు చేసి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. దీనిపై డీఎస్పీ మురళీధర్ మాట్లాడుతూ అరెస్ట్ చేసిన వారిని కోర్టు లో హాజరు పరచనున్నామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు విలువ 20 లక్షల రూపాయలు వరకు ఉంటుందని తెలిపారు. ఈ కేసును సిఐ చంద్రశేఖర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయి

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు..యన్ చంద్రశేఖర్ రెడ్డి

రాజంపేట నవంబర్ 11, ( విభారె)రాజంపేట ఏన్జీవో హోమ్ లో ఉద్యోగులతో ఈరోజు జరిగిన సమావేశంలో ప్రభుత్వ సలహాదారు యన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అడగకుండానే 27% మధ్యంతర భృతి ఇచ్చి న ఘనత గౌరవ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది ప్రస్తుతం పెండింగ్ లోఉన్న పి అర్సీ ,డి.ఏ ,సిపియస్ ,కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులరైజ్ ,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు భద్రత వున్న అన్ని సమస్యలపై ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారు సానుకూలంగా ఉన్నారని త్వరలోనే పరిస్కరిస్తారని తెలియజేశారు. ఏపిఏన్జీవో అసోసియేషన్ లో 35 సంవత్సరాల సేవచేశానని ఉద్యోగులు సమస్యలపై పూర్తి అవగాహన ఉందని గుర్తించి న ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు నాకు ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగులు సంక్షేమం) ఇచ్చి నందులకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.అన్ని ఉద్యోగసంఘాల నుండి వచ్చే సమస్యలను ప్రభుత్వం నకు ముఖ్యమంత్రి గారికి ,ప్రజా ప్రతినిధులకు తెలియజేసి ఉద్యోగులు కు న్యాయం చేస్తానని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు పక్షిపాతిగా అన్ని డిమాండ్ల ప్రభుత్వం త్వరలోనే పరిస్కరిస్తాది.మనంకూడా రాష్ట్ర ప్రభుత్వం నకు అన్ని విధాల సహాయ సహకారాన్ని అందించాలన్నారు.నేను ప్రభుత్వం నకు ఉద్యోగులకు వారధిగా ఉంటూ ఉద్యోగులు డిమాండ్లను త్వరలోనే ముఖ్యమంత్రి నెరవేరుస్తారని తెలియజేశారు.ఉద్యోగులు అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ,పోస్టల్ బ్యాలెట్ అందరూ ఇవ్వాలని ఓటు వేయలేని వారిని ఓటు వినియోగించుకొనేవిధంగా చూడాలి ముఖ్యమంత్రి గారు ఉద్యోగులు సమస్యలు అన్ని పరిస్కరాఅవుతాయి కావున వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి అందరూ మద్దతు గా నిలబడి రాజంపేట లో 15 వతేది జరిగే మున్సిపల్ ఎన్నికల లో వైఎస్సార్ పార్టీ కి ఓట్లు వేసి గెలిపించాలన్నారు .ప్రభుత్వ సలహ దారు యన్ చంద్రశేఖర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించిన వైఎస్సార్ జిల్లా ,రాజంపేట ఏన్జీవో నాయకులు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసులు ,ఏన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.ప్రసాద్ యాదవ్ ,జిల్లా కార్యదర్శి డి.రవికుమార్ ,కడప బిల్డింగ్ సోసైటి అధ్యక్షుడు యల్ కొండారెడ్డి రాజంపేట అధ్యక్షుడు యస్.వి.రమణ ,గౌరవ అధ్యక్షుడు ఓ.వి.శివారెడ్డి ,కార్యదర్శి వి.చంద్రశేఖర్ రెడ్డి ,జిల్లా కార్యవర్గం నిత్యా పూజయ్య ,బాలపుల్లయ్య,కోడూరు అధ్యక్షుడు ఓబులేసు, ట్రెజరర్ సిద్దరామయ్య ,ఏన్జీవో కోశాధికారి వరదయ్య ,సహ అధ్యక్షుడుయస్.రామాంజులు, యన్.హరిప్రసాద్ ,విజయకుమారి ,ఏన్జీవో నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు

# అఖండ ట్రైలర్ డేట్ ఫిక్స్.. మరి రిలీజ్ డేట్?



నందమూరి బాలకృష్ణ.. బోయపాటి శ్రీనుల కాంబోలో రాబోతున్న అఖండ సినిమా హ్యాట్రిక్ దక్కించుకోవడం ఖాయం అనే నమ్మకంతో అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు ఉన్నారు. పెద్ద ఎత్తున అంచనాలున్న అఖండ సినిమా విడుదల కోసం అభిమానులు చాలా నెలలుగా ఎదురు చూస్తున్నారు. సెకండ్ వేవ్ కు ముందు ఈ సినిమాను మే నెలలో విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు. కాని కరోనా సెకండ్ వేవ్ వల్ల సినిమా విడుదల కాలేదు. షూటింగ్ ఆలస్యం అవ్వడంతో పాటు ఇతరత్ర కారణాల వల్ల సినిమా ఇంకా ఎప్పటికి వస్తుందా అనే ఎదురు చూడాల్సిన పరిస్థితి. భారీ అంచనాల నడుమ రూపొందిన అఖండ సినిమా విడుదల విషయంలో స్పష్టత లేకుండా మేకర్స్ అభిమానులను గందరగోళంకు గురి చేస్తున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో ట్రైలర్ విడుదల తేదీ గురించి ప్రచారం జరుగుతోంది.నవంబర్ 15న అఖండ ట్రైలర్ ను విడుదల చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటి వరకు సినిమా విడుదల తేదీ విషయంలో స్పష్టత ఇవ్వని మేకర్స్ ట్రైలర్ విడుదలకు సిద్దం చేయడం విడ్డూరంగా ఉందంటూ కొందరు ముక్కున వేలేసుకుంటున్నారు. సాదారణంగా అయితే సినిమా విడుదల తేదీ ఖరారు అయ్యిన తర్వాత.. విడుదల తేదీ సమీపిస్తున్న సమయంలో ట్రైలర్ ను విడుదల చేస్తారు. కాని అఖండ సినిమా విడుదల తేదీ విషయంలో క్లారిటీ లేకుండానే ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో అఖండ సినిమా సినిమాను ఈనెల చివర్లో లేదా వచ్చే నెల మొదటి వారం లోనే విడుదల చేసే అవకాశాలు ఉన్నాయంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అనుకుంటున్నారు.ట్రైలర్ వార్తలు కనుక నిజం అయితే ఖచ్చితంగా సినిమా 2021 లోనే విడుదల అవ్వడం ఖాయం అంటూ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బాలయ్య అఖండ సినిమా నుండి బ్యాక్ టు బ్యాక్ పోస్టర్స్.. పాటలు మరియు వీడియోలు వస్తున్న నేపథ్యంలో మరింత ఆలస్యం చేయడం కరెక్ట్ కాదు. ఇన్ని విడుదల చేసి అంచనాలు పీక్స్ కు వెళ్తే సినిమాను రెండు మూడు నెలల తర్వాత విడుదల చేయడం తప్పిదం అవుతుంది. అందుకే అఖండ సినిమా ను ఖచ్చితంగా డిసెంబర్ లో లేదా అంతకు ముందే విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమా చిత్రీకరణ మొదలు అయినప్పటి నుండి ఇప్పటి వరకు అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా సినిమా ఉండటం ఖాయం అంటూ పోస్టర్స్ మరియు పాటలతో బోయపాటి చెప్పకనే చెబుతున్నాడు. అఖండలో బాలయ్య రెండు పాత్రల్లో కనిపించబోతున్నాడు. ఇక హీరోయిన్ గా ప్రగ్యా జైస్వాల్ నటించగా కీలక పాత్రలో పూర్ణ నటించింది. ఇక శ్రీకాంత్ ఈ సినిమాతో పూర్తి స్థాయి విలన్ గా సెకండ్ ఇన్నింగ్స్ ను మొదలు పెట్టబోతున్నాడు.

## 60 ప్లస్ లో బాక్సర్ గా కంప్లీట్ స్టార్ సాహసాలు

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్- లెజెండరీ డైరెక్టర్ ప్రియదర్శన్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈ జోడీ కెరీర్ లో ఎన్నో సక్సెస్ ల్ని అందుకున్నారు. ఇప్పుడు 'మరక్కర్' తో మరో సంచలనానికి రెడీ అయ్యారు. మలయాళ ఇండస్ట్రీలో తొలి భారీ బడ్జెట్ చిత్రమిది. దాదాపు 100 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇదొక ఎపిక్ హిస్టారికల్ వార్ డ్రామా నేపథ్యంలోని సినిమా. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని అంతకంతకు పెంచేస్తున్నాయి. సక్సెస్ అయితే గనుక బాక్సాఫీస్ వసూళ్లపైనా 'మరక్కర్' చరిత్ర తిరగరాసిన చిత్రంగా నిలిచిపోతుంది. మాలీవుడ్ ట్రేడ్ నిపుణులు సైతం భారీగానే అంచనాలు పెట్టుకున్నారు.మలయాళంతో పాటు ఇతర భాషల్లోనూ ఈ చిత్రం అనువాద రూపంలో విడుదల కానుంది. ఆ సంగతి పక్కనబెడితే 'మరక్కర్' రిలీజ్ కాకుండానే ఈ ద్వయం మరో ఛాలెంజిగ్ చిత్రం కోసం చేతులు కలిపారు. బాక్సింగ్ నేపథ్యంలో ప్రియదర్శన్ ఓ చిత్రం ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది . ఇందులో మోహన్ లాల్ బాక్సర్ గా కనిపించనున్నారు. దానికి సంబంధించిన వర్కౌట్ల సెషన్ కూడా మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ట్విటర్ వేదికగా మోహన్ లాల్ బాక్సింగ్ ప్రాక్టీస్ చేస్తోన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# ఏం టైమ్ పాస్ గాళ్లు బ్రో మీరు.. రానా




రానా హీరోగా సాయి పల్లవి హీరోయిన్ గా వేణు ఉడుగుల దర్శకత్వంలో రూపొందిన విరాటపర్వం సినిమా విడుదల కోసం గత ఏడాది నుండి ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. చాలా విభిన్నమైన నేపథ్యం అవ్వడంతో పాటు దర్శకుడు వేణు ఉడుగులపై నమ్మకం సాయి పల్లవిపై అభిమానం ఇంకా రానా పై అభిమానంతో విరాటపర్వం ఎప్పుడెప్పుడు వస్తుందా అంటూ అభిమానులు మరియు సినీ ప్రేమికులు ఆసక్తిగా ఉన్నారు. కరోనా వల్ల సినిమా ను డైరెక్ట్ థియేట్రికల్ రిలీజ్ చేయక పోవచ్చు అనే పుకార్లు ఆ మధ్య కాలంలో వచ్చాయి. కాని ఇప్పుడు థియేటర్ల పరిస్థితి పూర్తిగా నార్మల్ అయ్యింది. ఇలాంటి సమయంలో విరాటపర్వం సినిమాను థియేటర్ రిలీజ్ కు తీసుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయనే సమాచారం అందుతోంది. వరుసగా పెద్ద సినిమాలు ఉండటంతో పాటు విరాటపర్వం పనులు పూర్తి కానందున సినిమా ఆలస్యం అవుతోంది.ఈ సమయంలో సినిమాను ఓటీటీలో విడుదల చేయడం కోసమే ఈ సైలెన్స్.. ఈ ఆలస్యం అంటూ కొందరు ప్రచారం చేయడం మొదలు పెట్టారు. తాజాగా సోషల్ మీడియాలో లాంగ్వేజ్ ఇష్యూల వల్ల విరాటపర్వం సినిమాను థియేటర్ ల ద్వారా కాకుండా ఓటీటీ ద్వారా విడుదల చేయాలని నిర్ణయించుకున్నారని.. త్వరలోనే ఓటీటీ ద్వారా విడుదల చేసే అవకాశాలు ఉన్నాయంటూ ఒక పోస్ట్ ను సినిమా కు సంబంధించిన అకౌంట్ లో షేర్ చేయడం జరిగింది. దానికి రానా రియాక్ట్ అయ్యాడు. ఈ లాంగ్వేజ్ సమస్య ఏంటో.. ఏం టైమ్ పాస్ గాళ్లు బ్రో మీరు అంటూ సదరు ట్విట్టర్ పోస్ట్ ను రీ ట్వీట్ చేసి రానా కామెంట్ పెట్టాడు. రానా రియాక్షన్ తో విరాట పర్వం సినిమా ఓటీటీ లేక పోవచ్చు అనే నమ్మకం కలుగుతోంది.ఇక రానా ట్వీట్ కు కొందరు స్పందిస్తూ సినిమా ఎప్పుడు.. ఎలా వస్తుందో చెప్తే ఈ సోది అంతా ఉండదు కదా భయ్యా.. మన విరాట పర్వం ఎప్పుడు వస్తుందో చెప్పండి అంటూ కామెంట్ పెట్టగా.. మరి కొందరు విరాట పర్వం ఏదో ఒక ప్లాట్ ఫామ్ పై త్వరగా విడుదల చేయండి అంటూ డిమాండ్ చేస్తున్నాయి. సాయి పల్లవి నటించడం వల్ల తమిళం మరియు మలయాళంలో కూడా ఈ సినిమాకు మంచి బిజినెస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# రెండు జట్లు ఓకే.. అయితే పాకిస్తానే నా ఫేవరెట్: టీమిండియా క్రికెటర్




టీ20 ప్రపంచకప్-2021 చివరి అంకానికి చేరుకుంది. ఇప్పటికే తొలి సెమిఫైనల్లో ఇంగ్లండ్‌పై విజయం సాధించి న్యూజిలాండ్ ఫైనల్లో అడుగు పెట్టింది. ఇక గురువారం(నవంబర్11)న రెండో సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియా, పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. ఈ క్రమంలో భారత వెటరన్ ఆటగాడు రాబిన్ ఊతప్ప ఆసక్తికర వాఖ్యలు చేశాడు. ఈ కీలక పోరులో పాకిస్తాన్ విజయం సాధించి ఫైనల్‌కు చేరుతుందని ఊతప్ప జోస్యం చెప్పాడు. ఈ టోర్నమెంట్‌లో ఇరు జట్లు అద్భుతంగా ఆడుతున్నాయని.. అయితే పాక్ మాత్రం ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదని, అందుకే ఫేవరెట్‌గా ఎంచుకున్నానని అతడు తెలిపాడు. "టీ20 ప్రపంచకప్‌లో తదుపరి సమరం పాకిస్తాన్-ఆస్ట్రేలియా మధ్య జరగనుంది. ఈ మెగా టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని ఏకైక జట్టుగా పాకిస్తాన్ కొనసాగుతుంది. అది వారికి కలిసిసొస్తుందని నేను ఆశిస్తున్నాను. మరోవైపు ఆస్ట్రేలియా కూడా ఈ టోర్నమెంట్‌లో అద్భుతంగా ఆడుతోంది. ఆసీస్‌ను కూడా తక్కువ అంచనా వేయకూడదు. ఐసీసీ టోర్నమెంట్‌లో వాళ్లకు మంచి రికార్డు ఉంది. కానీ టీ20 ప్రపంచకప్‌లో ఒక్కసారి కూడా టైటిల్‌ను అందకోలేకపోయారు. ఈ టోర్నీలో ఆసీస్ ఓపెనర్లు మంచి ఫామ్‌లో ఉన్నారు. కంగారూలు తమదైన రోజున ఏ జట్టునైనా ఓడించగలరు" అని ఊతప్ప పేర్కొన్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190